RNI-TELTEL/2017/72695

30 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :242

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 8142325167

## మోడీ నల్లచట్టాలకు కేసీఆర్ మద్దతిచ్చిండు



టీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రజల ఉసురు పోసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన నల్లచట్టాలకు సీఎం కేసీఆర్ మద్దతిచ్చారని తెలిపారు. భారత్ జోడో యాత్రలో భాగంగా జడ్చర్లలో నిర్వహించిన సభలో రాహుల్ మాట్లాడారు. రైతులు, ఆదివాసీలు, దళితులు, గిరిజనుల భూములను గుంజుకునే పనిలో కేసీఆర్ ఉన్నడన్నారు. టీఆర్ఎస్ సర్కారు నిరంకుశ విధానాల వల్ల తెలంగాణలో రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కారు తెలంగాణలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, నిరుద్యోగ సమస్యను పెంచిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. తెలంగాణ సీఎం ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరు చెప్పి పేదల భూములను లాక్కొంటున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నదమ్ముల్లాంటి దేశ పౌరుల మధ్య బీజేపీ కొట్లాటలు పెట్టిస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో హింసా, ద్వేషాలను నిర్మూలించేందుకే కన్యాకుమారీ నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నానని వివరించారు. చేనేత కార్మికులు సంక్షోభంలో ఉన్నారని తెలిసినా వారిపై కేంద్ర సర్కారు 12 శాతం జీఎస్టీ మోపిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేనేత కార్మికులు జీఎస్టీ చెల్లిస్తున్నందుకు పరిహారాన్ని ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. మోడీ సర్కార్ ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటు పరం చేసి దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతోందన్నారు. "భారత్ జోడో యాత్రలో హింసా-ద్వేషాలు లేవు. కులమతాలు లేవు. ఇదే నిజమైన భారతదేశం" అని రాహుల్ కామెంట్ చేశారు.

## ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని అణచివేయాలి



హైదరాబాద్ మునుగోడు ప్రజలు తమ ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని అణచివేయాలని బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. కేసీఆర్?కు అహంకారం తలకెక్కిందని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు బీజేపీకి ఓటేసి కేసీఆర్ అహంకారాన్ని దించాలని కోరారు. మునుగోడులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎనిదేళ్లుగా తెలంగాణలో కేసీఆర్ చేసిందేమీ లేదని తరుణ్ చుగ్ అన్నారు.

వివరాలు2లో..

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ వద్ద వైఎస్ షర్మిల ధర్నా



అధి.కారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరుస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగిత్యాల జిల్లాలో షర్మిల పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆమె నిజాం షుగర్ ఫ్యాక్టరీ దగ్గర మహా ధర్నా నిర్వహించారు. వెంటనే ఫ్యాక్టరీని రీఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హామీ ఇచ్చి ఇప్పటికి ఎన్ని వంద రోజులు గడిచాయంటూ షర్మిల ఫైర్ అయ్యారు. టీఆర్ఎస్ నేతలకు మాట మీద నిలబడే తత్వం లేదన్నారు. హామీలిచ్చి అమలు చేయడం లేదంటూ ఫైర్ అయ్యారు. ఫ్యాక్టరీని ప్రభుత్వ పరం చేస్తామని మొత్తానికే మూసేశారంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దొంగెవరో.. దొరెవరో ప్రజలకు తెలుసు

### కేంద్రంపై టీఆర్ఎస్ ప్రభుత్వం చార్జ్ షీట్

దేవుళ్లపై ప్రమాణాలు చేస్తే సమస్యలు పరిష్కారం కావు అని మంత్రి కేటీఆర్ అన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసుతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శుక్రవారం యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామిపై ప్రమాణం చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో దొంగ ఎవరో.. దొర ఎవరో ప్రజలకు తెలుసునని చెప్పారు. ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, అందుకే తమ పార్టీ కార్యకర్తలను ఈ విషయంపై మాట్లాడొద్దని సూచించానని మంత్రి తెలిపారు. తాను కూడా మాట్లాడబోనని, మాట్లాడితే దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేస్తున్నారని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతాయని చెప్పారు. రేపిస్టులకు దండలు వేసి సన్మానించిన వాళ్లు కూడా న్యాయం గురించి మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. అమిత్ షా చెప్పులు మోసిన చేతులతో బండి సంజయ్ యాదగిరి గుట్టకు వచ్చారని.. కాబట్టి యాదగిరి గుట్టలో సంప్రోక్షణ కార్యక్రమం చేయాలని మంత్రి ఎద్దేవా చేశారు.

### కేంద్రంపై టీఆర్ఎస్ ప్రభుత్వం చార్జ్ షీట్

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బీజేపీ.. టీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తోందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఎనిమిదేళ్లలో ఏం చేశామో, భవిష్యత్తులో ఏం చేస్తామో చెప్పి తాము మునుగోడులో ఓట్లు అడుగుతున్నామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఎనిమిదేళ్లలో ఏ వర్గానికి మేలు చేయకుండా.. ఓట్లు ఎలా అడుగుతుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పరిపాలనను, బీజేపీ పార్టీ వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ .. తాము ప్రజల తరపున కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ చెప్పారు. లి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధి నిర్మూళనను పట్టించుకోలేదని, మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పి చేయలేదని, మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా.. నిధులు ఇవ్వనందుకు తాము చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.



- చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ, హ్యాండ్లూమ్ బోర్డును రద్దు చేశారని, యార్న్ పై సబ్సిడీ రద్దు చేసినందుకు కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.
- వ్యవసాయ బావుల వద్ద మోటర్లకు మీటర్లు పెడుతామని చెప్పారని, ఉచిత విద్యుత్ కు మంగళం పాడుదామని నిర్ణయించారని, యాదాద్రి పవర్ ప్లాంట్ కు రుణాలు రాకుండా కేంద్రం చేసిందని, అందుకే కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.
- కృష్ణా నది జలాల పంపకాల విషయంలో ఎనిమిదేళ్లుగా కేంద్రం రాజకీయం చేస్తోందని, అందుకే చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్రంపై మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రాకముందు రూ.400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధరను 1200 రూపాయలకు పెంచారంటూ మండిపడ్డారు. ఈ విషయంలో మహిళల తరపున కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.
- ముడి చమురు ధరలు పెరగపోయినా.. చమురు ధరలు పెంచి దేశ ప్రజలపై అధిక ధరలు మోపారని కేటీఆర్ మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసరాల సరుకుల ధరలను పెంచి

వివరాలు2లో..

## వాడుకొని వదిలేయడం కేసీఆర్ కు కామన్



సీఎం కేసీఆర్ కు అందరిని వాడుకొని వదిలేయడం కామన్ అని మునుగోడు బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇప్పటికైన ఆయనకు బుద్ధి చెప్పకపోతే నష్టపోతామన్నారు. మునుగోడులో జరిగిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన రాజగోపాల్.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామనన్న కేసీఆర్ నట్టేట ముంచారన్నారు. అవినీతి సొమ్ముతో గెలవాలనుకునే వాళ్లకు బుద్ధి చెప్పాలన్నారు. మునుగోడు ప్రజలు చరిత్రలో నిలిచిపోయే తీర్పు చెప్పాలన్నారు. మంత్రి కేటీఆర్ కండ్లు నెత్తికెక్కి మాట్లాతున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డ బండి సంజయ్ యాదాద్రి ప్రమాణం చేస్తే గుడిని

వివరాలు2లో..

## మంత్రి జగదీశ్ రెడ్డిపై ఆంక్షలు విధించిన ఎన్నికల సంఘం



వివరాలు2లో..

- జగదీశ్ రెడ్డికి నిన్న ఈసీ నోటీసులు
- నేడు వివరణ ఇచ్చిన మంత్రి
- అసంతృప్తి వ్యక్తం చేసిన ఈసీ
- సభలు, సమావేశాలకు దూరంగా ఉండాలని ఆంక్షలు

## ఈడీ అధికారులపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

### ఓ కేసులో టైమ్ వేస్ట్ చేశారని అధికారికి రూ.లక్ష ఫైన్

విలువైన కోర్టు టైమ్‌ని వేస్ట్ చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పై సుప్రీంకోర్టు ఇవ్వాల (శనివారం) ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి తోడు స్టేషనరీ, లీగల్ ఫీజులు కూడా వృథా అయ్యాయని విచారం వెలిబుచ్చింది. పిటిషన్ దాఖలు చేసిన ఈడీ అధికారికి రూ.లక్ష జరిమానా విధించింది. అతడి జీతం నుంచి రికవరీ చేయాలని అధికారులను కోర్టు ఆదేశించించింది. కేన్సర్‌తో బాధపడుతున్న ఓ నిందితుడికి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను శనివారం సుప్రీంకోర్టు విచారించి ఈ మేరకు ఈడీపై ఆగ్రహం వ్యక్తం చేసింది.కేన్సర్ బాధితుడిగా ఉన్న నిందితుడు ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాడు. దాదాపు రూ. 24 కోట్ల మేర



మోసం చేసినట్లు ఆయనపై ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు

వివరాలు2లో..

## కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగేలా బీజేపీ, టీఆర్ఎస్ కుట్ర

- ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేయించాలి
- అందులో భాగంగానే ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా ఆడారని ఆరోపణ
- సీబీఐ, ఏసీబీ దర్యాప్తులతో ఈ కేసులో వాస్తవాలు వెలుగులోకి రావని వ్యాఖ్య
- రాహుల్ యాత్రకు ప్రాధాన్యం దక్కకుండా కూడా ఈ కుట్రకు రచన అని ఆరోపణ

టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు జరిగిన యత్నంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయించాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో చోటుచేసుకున్న ఈ కేసుపై టీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏసీబీ చేత విచారణ చేయించినా, లేదంటే బీజేపీ



డిమాండ్ చేస్తున్నట్లుగా కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ

వివరాలు2లో..

# ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ కర్ణాటక ఇంచార్జిగా నాగరాజు



**కూకట్ పల్లి,** డా. బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ కర్ణాటక రాష్ట్ర ఇంచార్జిగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేటకు చెందిన కర్కనాగరాజును నియమించారు. ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర సమావేశం నగరంలో ఉన్న స్ఫూర్తి భవన్లో జరిగింది. నియామక పత్రాన్ని అంబేద్కర్ ఫెడరేషన్ జాతీయ చీఫ్ సెక్రటరీ జనరల్ ఎం. నర్సింగరావు కర్క నాగరాజుకు అందజేశారు. నియామక పత్రాన్ని అందుకున్న కర్క నాగరాజు మాట్లాడుతూ ఫెడరేషన్ లో జాతీయ కార్యదర్శిగా పని చేస్తున్న నాకు కర్ణాటక రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు ఇచ్చినందుకు ఫెడరేషన్ జాతీయ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన భాద్యతలను సక్రమంగా నిర్వయిస్తూ కర్ణాటక రాష్ట్ర%శీ%లో అందరి సహకారంతో డా. బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెడరేషన్ సంఘాన్ని బలోపేతం చేస్తానని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని కర్క నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఫైనాన్స్ సెక్రటరీ సియరామ్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు వినోద్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, అడిషనల్ జనరల్ సెక్రటరీ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజలింగం, ఉపాధ్యక్షులు సుధీష్ కుమార్, నల్ల విల్సన్, సెక్రటరీ దీప్తి, కన్నయ్య, రాజేందర్ వాల్మీకన్, అశోక్, సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ అధికారులపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

-మొదటి పేజి తరువాయి

అరెస్ట్ చేశారు. గత ఏడాది నవంబర్ 12న అలహాబాద్ హైకోర్టుకు పిటిషన్ రాగా.. ఆయన చికిత్స తీసుకున్న కమలా నెహ్రూ దవాఖాన హెల్త్ రిపోర్ట్ ఆధారంగా హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఈడీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎసుందరేష్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణలు చేపట్టింది. పరిస్థితులను బట్టి నిందితుడు కేన్సర్‌తో బాధపడుతున్నందున సుప్రీంకోర్టు జోక్యం అవసరం లేదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసి సుప్రీంకోర్టు విలువైన సమయాన్ని వృథా చేశారని ఈడీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిటిషన్ వేసిన ఈడీ అధికారికి రూ.లక్ష జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించింది ధర్మాసనం.

ఈ ఫైన్ మొత్తాన్ని నెల రోజుల్లోగా సుప్రీం కోర్టు రిజిస్ట్రీలో డిపాజిట్ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ జరిమానాలో సగం మొత్తం నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీకి అందజేయనున్నట్లు కోర్టు పేర్కొన్నది. మిగిలిన మొత్తాన్ని సుప్రీంకోర్టు ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీకి అందజేయనున్నారు.

# వాడుకొని వదిలేయడం కేసీఆర్ కు కామన్

-మొదటి పేజి తరువాయి

సంప్రోక్షణ చేయాలనడమేంటన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ పేద ప్రజలకు న్యాయం చేయలేదని రాజగోపాల్ అన్నారు. కేసీఆర్ అధికారం, డబ్బును నమ్ముకుని వస్తే.. తాను జనాన్ని నమ్ముకుని వచ్చారని చెప్పారు. అవినీతి సొమ్ముతో టీఆర్ఎస్ పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాలనలో దళితుల జీవితాలు బతుకులు మారలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని కేసీఆర్ మోసం చేశారన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తా అని ఇయ్యలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ తరుణ్ చుగ్, స్టేట్ చీఫ్ బండి సంజయ్, ఉప ఎన్నిక స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకట స్వామి పాల్గొన్నారు.

# నవంబర్ 12న రామగుండం ఫ్యాక్టరీని ప్రారంభించనున్న మోడీ



RFCL ను సందర్శించిన కేంద్ర రసాయన శాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్

పెద్దపల్లి జిల్లా: రామగుండం ఎరువుల కర్మాగారాన్ని కేంద్ర రసాయన శాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్ సందర్శించారు. వచ్చే నవంబర్ 12వ తేదీన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఆర్ఎఫ్ సిఎల్ ను కేంద్ర ఎరువుల, రసాయన శాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్ సందర్శించారు. ఎరువుల కర్మాగారంతోపాటు ఎన్టీపీసీ టౌన్ షిప్, మహాత్మా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్, ప్రధాని సభ ప్రాంగణం, ఎరువుల కర్మాగారంలో ప్రధాని వెళ్లే రూట్ మ్యాప్ ను అరుణ్ సింఘాల్ పరిశీలించారు. కేంద్ర రసాయనశాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్ వెంట పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ, పోలీసు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి శాస్త్రీయ సంగీతం పోటీలు

కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయం ఆధ్వర్యంలో హిందుస్తానీ, కర్ణాటక గాత్ర సంగీత పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తుందని సంకల్ప మేనేజింగ్ ట్రస్టీ మాలే శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ గుమ్మడి జనార్ధన్ తెలిపారు. శనివారం కేపీఎచ్ బీ కాలనీ 5వ ఫేజ్ బ్రాండ్ ఫ్యాక్టరీ ఎదురుగా వున్న కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ శాస్త్రీయ గాత్ర సంగీత పోటీలు హిందుస్తానీ, కర్ణాటక సంగీత శైలిలో నిర్వహించబడునని తెలిపారు. ఇందులో 15 సంవత్సరాలలోపు జూనియర్ విభాగం, 25 సంవత్సరాలలోపు సీనియర్ విభాగాలకు ఈ పోటీలు వేరు వేరు గా జరుపబడునని అన్నారు.

జూనియర్ అభ్యర్థులకు 8 నిమిషాలు, సీనియర్ అభ్యర్థులకు 10 నిమిషాల సమయం కేటాయించినట్లు తెలిపారు.

మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.7,000, మూడవ బహుమతి రూ.5,000లను విజేతలకు అందజేయనున్నట్లు తెలిపారు. హిందుస్తానీ గాత్ర సంగీత పాఠ్యాంశం జూనియర్స్ విభాగంలో ఛోటాఖయాల్, రాగాలాపన, ఆలాప్ తాన్, దుగున్ చౌగున్, తాన్ వంటి ఏదైన ఒక రాగంలోను, సీనియర్స్ పాఠ్యాంశం విభాగంలో బడాఖాయాల్, ఛోటాఖయాల్ ఆలాప్ తాన్, దుగున్, చౌగున్ ఆటన్ తాన్ వంటి ఏదైనా ఒక రాగంలో ఆలపించాల్సి



ఉంటుందని అన్నారు. అదే విధంగా కర్ణాటక గాత్ర సంగీత పాఠ్యాంశం, జూనియర్స్ విభాగంలో సంగీత త్రిమూర్తుల విరచిత ఒక కృతి, రాగాలాపన స్వరకల్పన వంటి ఏదైనా ఒక రాగంలోను, సీనియర్స్ విభాగంలో సంగీత త్రిమూర్తుల విరచిత ఒక కృతి రాగాలాపన, స్వరకల్పన, మనోధర్మ సంగీతం ఏదైనా ఒక రాగంలో ఆలపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రవేశ రుసుము రూ.500 చెల్లించి పోటీలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ WWW.sankalpaarts.com, ఇ మెయిల్ ఐడీ:contactus@sankalpaarts.com

397133337, 040-23053266 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని చెప్పారు. ప్లాట్-3/ఏ. ఫేజ్ 5, బ్రాండ్ ఫ్యాక్టరీ. కేపి ఎచ్ బి, కూకట్ పల్లిలో పోటీలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్. రమణ, జి. ప్రకాష్, డా. ఆకుల శ్రీధర్, బి.వినోద్ కుమార్, బి. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొంగెవరో.. దొరెవరో ప్రజలకు తెలుసు

-మొదటి పేజి తరువాయి

- సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచినందుకు కేంద్రంపై చార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని తెలిపారు.
- ఐదేళ్ల నుంచి గిరిజనుల రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారని, అందుకే వారి తరపున కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామన్నారు.
- బీసీల జనగణన చేయమని వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నా.. ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తున్నందుకు, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వశాఖ పెట్టనందుకు బీసీల తరపున చార్జ్ షీట్ వేస్తున్నామని కేటీఆర్ చెప్పారు.
- దేశంలోని మైనార్టీలపై దాడులు జరుగుతున్న తీరును నిరసిస్తూ.. కేంద్రంపై చార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని చెప్పారు.
- కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ.. 'ఉచిత పథకాలు అనుచితం' అంటున్నారని, అందుకే కేంద్రంపై చార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని చెప్పారు.
- ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారని.. అందుకే తాము చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.
- నల్లధనం తీసుకొస్తానని చెప్పి తీసుకురాలేదని, పెద్ద నోట్ల రద్దుతో ప్రజలను కుదేలు చేశారని, ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశారని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్రం తీరును నిరసిస్తూ చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.
- తెలంగాణ విద్యారంగంపై కక్షగట్టారని, ఇప్పటి వరకూ రాష్ట్రానికి ఒక్క కొత్త మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వలేదని, అందుకే కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామన్నారు.
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్ కు తరలించారని, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఏపీలో విలీనం చేశారని, విభజన చట్టానికి తూట్లు పొడిచారని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్రంపై చార్జ్ షీట్ వేస్తున్నామని కేటీఆర్ చెప్పారు.
- నూతన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించినందుకు 13 నెలల పాటు రైతులను ఇబ్బందుకులు గురి చేశారని మండిపడ్డారు.
- 'వరి ధాన్యం కొనం. నూకలు తినాలి అని చెప్పి తెలంగాణ రైతులను అవమానించారు' అందుకే చార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని చెప్పారు.
- దేశాన్ని అప్పుల కుప్పగా చేసినందుకు, రూపాయి పతనం అయినందుకు చార్జ్ షీట్ వేస్తున్నామని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగేలా బీజేపీ, టీఆర్ఎస్ కుట్ర

-మొదటి పేజి తరువాయి

చెప్పు చేతల్లోని సీబీఐ చేత విచారణ చేయించినా అసలు వాస్తవాలు బయటకు రావని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసులో అసలు నిజాలు బయటకు రావాలంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేయించడమొక్కటే మార్గమని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం మునుగోడులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి పలు సంచలన వ్యాఖ్యలు చేశారు.టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నట్లుగా తమను కొనుగోలు చేసేందుకు స్వామీజీలు రంగంలోకి దిగిన మాట వాస్తవమే అయితే... వారు తమ ఫోన్ సంభాషణల్లో చెప్పినట్లుగా ఢిల్లీలో ఉన్న నెంబర్ వన్, నెంబర్ టూ, ఆ తర్వాత బీఎల్ సంతోష్ లను నిందితులుగా చేర్చాలని, వారి తర్వాతే స్వామీజీలను నిందితులుగా చేర్చాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఒకవేళ ఈ వ్యవహారాన్ని టీఆర్ఎస్ రూపకల్పన చేసి ఉంటే... తొలి నిందితుడిగా సీఎం కేసీఆర్, రెండో నిందితుడిగా మంత్రి కేటీఆర్, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు నిందితులుగా ఉండాల్సి ఉందన్నారు. అయినా ఈ కేసులో స్వామీజీ మొబైల్ ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు... ఈ వ్యవహారంలో కీలకంగా మారిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్లను ఎందుకు సీజ్ చేయలేదన్నారు.

ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం బీజేపీ, టీఆర్ఎస్ రెండూ కలిసి ఆడిన నాటకంగా రేవంత్ రెడ్డి ఆరోపించారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు పన్నాయని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే రఘునందన్ రావు ఇంటిలో దొరికిన దబ్బు ఏమైందో ఇప్పటికీ తేలలేదన్నారు. అదే సమయంలో హుజూరాబాద్ ఎన్నికలో ఈటల రాజేందర్ పై కారాలు మిరియాలు నూరిన కేసీఆర్ ఆ తర్వాత చప్పుడు చేయకుండా మౌనంగా ఉండిపోయారన్నారు. తాజాగా మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ను బలహీనం చేసేందుకే ఆ రెండు పార్టీలు కలిసి కుట్ర పన్నాయని ఆయన ఆరోపించారు.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు తెలంగాణలో ఎలాంటి ప్రాధాన్యం దక్కకుండా కూడా టీఆర్ఎస్, బీజేపీలు ఈ కుట్రకు పాల్పడ్డాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర తెలంగాణలోకి ప్రవేశించే సమయంలోనే ఈ కుట్ర జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కుట్ర వెల్లడి కావడానికి 8 రోజుల ముందుగా తాను ఇలాంటి కుట్ర ఏదో జరగబోతోందని చెప్పానన్న రేవంత్ రెడ్డి... తాను చెప్పినట్లే ఈ కుట్ర జరిగిందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు ప్రాధాన్యం దక్కకూడదన్న భావనతోనే ఆ రెండు పార్టీలు ఈ కుట్రకు తెర తీశాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# ఘనంగా సదర్ ఉత్సవాలు

కూకట్ పల్లి యాదవ్ సంఘం అధ్యక్షుడు గండి మల్లేష్ యాదవ్ అధ్వర్యంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ యాదవుల ప్రత్యేక పండగ అంటే దీపావళి సదర్ పండుగ అని అన్నారు. దేవుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి యాదవ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడతూ యాదవుల సదర్ పండుగ రోజున దున్నపోతులను పూజించుకోవడం ఆనవాయితీగా వస్తున్న అచారం అని, తమ కుల పెద్దలు తీసుకువచ్చిన ఆచారాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంతోష్ యాదవ్, రవి యాదవ్, రాములు యాదవ్ కుల పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని అణచివేయాలి

-మొదటి పేజి తరువాయి

బంగారు తెలంగాణ అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. దళితబంధు పేరుతో దళితులను కేసీఆర్ మోసం చేశారని..ఎవరికి దళిత బంధు రాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి అయిన రాజగోపాల్ రెడ్డిని, టీఆర్ఎస్ అభ్యర్థిని ఓటర్లు పోల్చి చూడాలని కోరారు. ఇద్దరిలో ఎవరి మంచివారో..ఎవరు ప్రజలకు సేవ చేస్తారో...ఎవరు కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారో ఆలోచించాలన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు ప్రజల గెలుపన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు తెలంగాణ గెలుపు అని తరుణ్ చుగ్ చెప్పారు.

# మంత్రి జగదీశ్ రెడ్డిపై ఆంక్షలు విధించిన ఎన్నికల సంఘం

-మొదటి పేజి తరువాయి

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ కు ఓటేయకపోతే ప్రభుత్వ పథకాలు అందవంటూ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వడం ఈ తెలిసిందే. ఈ నోటీసులపై మంత్రి జగదీశ్ రెడ్డి నేడు ఈసీకి వివరణ ఇచ్చారు. అయితే మంత్రి వివరణపై ఎన్నికల సంఘం అసంతృప్తి చెందినట్టు తెలుస్తోంది. ఆయనపై ఆంక్షలు విధించింది. 48 గంటల పాటు సభలు, సమావేశాలు, ర్యాలీలకు హాజరు కావొద్దని స్పష్టం చేసింది. మీడియాకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఆంక్షలు ఈ సాయంత్రం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయన తరపున ఈ నెల 25న మంత్రి జగదీశ్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే టీఆర్ఎస్ కు ఓటేయాలని, పథకాలు వద్దనుకుంటే బీజేపీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత కపిలవాయి దిలీప్ కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఎన్నిల సంఘం నేటి మధ్యాహ్నం 3 గంటల లోపు వివరణ ఇవ్వాలంటూ మంత్రి జగదీశ్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

# హైదరాబాద్? సిటీలో పెరుగుతున్న చలి..

## రాత్రివేళ 15 డిగ్రీలకు పడిపోతున్న టెంపరేచర్లు



హైదరాబాద్ : గ్రేటర్ పరిధిలో ఉష్ణోగ్రతలు తగ్గి.. చలి క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రత గరిష్ణంగా 30.4, రాత్రివేళ కనిష్టంగా 15.1 డిగ్రీల సెల్సియస్ నమోదు కావడంతో హైదరాబాద్? సిటీలో రోజు రోజుకు చలి తీవ్రమవుతోంది. మరోవైపు ఉదయం పూట సూర్యుడు సైతం కన్పించకపోవడంతో చలి ఎక్కువగా ఉంటోంది. దీంతో ఉదయం నడకకు వెళ్లే జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత వారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బంగ్లాదేశ్ వైపుగా వెళ్లి టికోనా దీవి వద్ద తీరాన్ని దాటింది. దీంతో ఉత్తరాదిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిత్రంగ్ తుఫాను దక్షిణ రాష్ట్రాల్లో పెద్దగా ప్రభావం చూపకపోవడంతో చలి తీవ్రత పెరిగిందని తెలుస్తోంది. రానున్నరోజుల్లో పగటి ఉష్ణోగ్రతలుపెరిగి..రాత్రివేళ చలి అధికంగా ఉంటుందని ఇప్పటికే వాతావరణ శాఖ తెలియజేసింది.

# ఇల్లందు మున్సిపాల్టీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక

- అన్నీ శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కలెక్టరేట్ సమావేశపు హాలులో వర్కుషాపు నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం: భవిష్యత్ అవసరాలను, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇల్లందు మున్సిపాల్టీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం ఇల్లందు మున్సిపాల్టీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపకల్పనపై పురపాలక ఛైర్మన్, వరంగల్ రీజియన్ సహాయ సంచాలకులు, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్, వైద్య, పంచాయతీరాజ్, రవాణా, విద్యుత్, రెవిన్యూ తదితర శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కలెక్టరేట్ సమావేశపు హాలులో వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ప్రణాళిక రూపకల్పనపై 23 శాఖల అధికారులు నివేదికలు అందచేయాల్సి ఉందని చెప్పారు. కోరబడిన నివేదికలను నవంబర్ 7వ తేదీనాటికి మున్సిపల్ కార్యాలయంలో అందచేయాలని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి కొరకు తయారు చేయనున్న ఈ మాస్టర్ ప్రణాళిక రూపకల్పనలో ప్రజలు, ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని వాస్తవ నివేదికలను తయారు చేయాలని చెప్పారు. అసమగ్రమైన నివేదికలు ఇవ్వొద్దని, వాటి వల్ల వాస్తవ ప్రణాళిక తయారు చేయడానికి ఇబ్బంది వస్తుందని చెప్పారు. పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళికలు చాలా అవసరమని, భవిష్యత్ అవసరాలను, పట్టణ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. అన్ని శాఖల నుండి సేకరించిన సమాచారాన్ని మాస్టర్ ప్రణాళికలో పొందుపరచాలని చెప్పారు. పట్టణం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి సాధించడానికి మాస్టర్ ప్రణాళిక చాలా వసరమని ఆయన పేర్కొన్నారు. ఇళ్లు, వ్యాపార సముదాయాలు నిర్మాణానికి మాస్టర్ ప్రణాళికననుసరించి అనుమతులు మంజూరు చేయడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రావని చెప్పారు. ప్రతి శాఖ నుండి జరుగుతున్న, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మాస్టర్ ప్రణాళిక నివేదికలో జతచేయాలని చెప్పారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లకపోతే భవిష్యత్లో సమస్యలు వస్తాయని దానిని దృష్టిలో పెట్టుకుని కోరబడిన నివేదికలలో వాస్తవ నివేదికలు అందచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డి వెంకటేశ్వర్లు, పురపాలక శాఖ వరంగల్ రీజియన్ సహాయ సంచాలకులుబిక్షపతి, మున్సిపల్ కమిషనర్ అంకుష్వలి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ దయానందస్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డీఓ స్వర్ణలత, డిఈ రామక్రిష్ణ, ఇల్లందు తహసిల్దార్ క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సిఏ నిధుల మంజూరుపై సమీక్ష**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కేటాయిస్తున్న ఎస్సిఏ నిధులతో 29 పనులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి ఇంటిలిజెన్స్ అధికారులు ఎస్సిఏ నిధులు మంజూరు, యుసిలు సమర్పణ, రానున్న సంవత్సరానికి నిధులు మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ ఈ ఆర్థిక సంవత్సరం కేటాయించిన 20 కోట్ల ఎస్ సిఏ నిధులతో 29 పనులు చేపట్టామని, వాటిలో 14 పనులు పూర్తికాగా 15 పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి చేసిన పనులకు సకాలంలో యుసిలు పంపనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సెక్షన్ పర్యవేక్షకులు అనంత రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ సందర్శించిన సోలార్ ఎనర్జీ జీఎం జానకిరామ్



**మందమర్రి** మందమరి ఏరియాలోని 28 ఎం డబ్ల్యూ అండ్15 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్ ను శనివారం సోలార్ ఎనర్జీ జిఎం (ఈ అండ్ ఎం) జి. ఎస్ జానకిరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమరి ఏరియాలోని సోలార్ పవర్ ప్లాంట్ల పనితీరు చాలా చక్కగా ఉందని సింగరేణిలో ఏర్పాటు చేసుకున్న సోలార్ పవర్ ప్లాంట్ లు అన్నిటికంటే మందమరి ఏరియాలోని సోలార్ పవర్ ప్లాంట్ల లో ఉత్పత్తి చాలా చక్కగా ఉందని 28 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్ లో ఉత్పత్తి అయ్యే సోలార్ పవర్ ను కంపెనీ అవసరాల కోసం ఉపయోగిస్తున్నా మని 15 ఎం డబ్ల్యూ సోలార్ పవర్ ను బయటికి విక్రయిస్తున్నా మని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సోలార్ ప్లాంట్ల పని తీరును మరింత మెరుగుపరుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ కృష్ణారావు, ఏజీఎం ఈ అండ్ ఎం రామమూర్తి, డి జిఎం (ఏ డబ్ల్యూ ఎస్) ఆర్ వి ఎన్ రాజు , డీజీఎం శ్రీనివాస్, ఈఈ నరేష్,ఈఈ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఓటు కేసీఆర్ కే అంటున్న గౌండ్ల కులస్తులు

**కల్లుగీత కార్మికులకు 2000 రూపాయలు పెన్షన్ ఇచ్చిన ఘనత కెసిఆర్ ది**





ఇల్లందు: భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గ టిఆర్ఎస్ శ్రేణి నాయకులు మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కల్వకుంట్ల గ్రామంలో సిపిఐ సిపిఎం టిఆర్ఎస్ పార్టీలు బలపరిచినటువంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్సీ తాత మధు నేతృత్వంలో కల్లుగీత కార్మికులను కారు గుర్తుపై ఓటు వేయాల్సిందిగా వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు మాట్లాడుతూ 2000 రూపాయలు పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని తెలుపుతూ అలాగే కల్లుగీత కార్మికులకు ప్రమాద భీమను కూడా వర్తింప చేస్తున్నారని తెలిపి మా యొక్క ఓటును కేసీఆర్ కు మాత్రమే వేస్తామని వారు ప్రజాప్రతినిధులకు తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజ్ ,జెడ్పిటిసి సభ్యులు తిరుపతి కిషోర్, ఇల్లందు కౌన్సిలర్ వార రవి తదితర నాయకులు ప్రచారంలో పాల్గొనట్లు తెలియపరచడం జరిగింది.

# 'మన ఊరు- మన చరిత్ర'

- రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్
- డా.చింతల రాకేశ్ భవాని



**ఎల్బీనగర్** : హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పరిశోధనా దృక్పథాన్ని పెంచేందుకు తెలంగాణ సాహిత్య అకాడమీ,తెలంగాణ కళాశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "మన ఊరు- మన చరిత్ర" ప్రాజెక్టునకు రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గా కవి, రచయిత,గాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డా.చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ ప్రాజెక్టు ను రూపొందించేలా విద్యార్థి దశలోనే తమ గ్రామ చరిత్రను సమగ్రంగా తెలియజేసే పరిశోధనను ప్రోత్సహించడం ప్రాజెక్టు లక్ష్యమన్నారు. ఈ అవకాశం కల్పించిన కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్,తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్,జేడీ లు డాక్టర్ యాదగిరి,డాక్టర్ రాజేంద్ర సింగ్,అకడమిక్ గైడెన్స్ అధికారి తిరువెంగళాచారి లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాకేశ్ భవానిని కళాశాల ప్రిన్సిపాల్ డా.జ్యోత్స్న ప్రభ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# మత్సకారుల అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి

- టేక్మాల్ పెద్దచేరువులో చేపపిల్లలు వదిలిన
- సర్పంచ్ సుప్రజ భాస్కర్ మత్సశాఖ డైరెక్టర్ రజిని





టేక్మాల్ మండలం కేంద్రంలో పెద్ద చెరువులో శనివారం నాడు చేపపిల్ల పంపిణీ చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది. ఈసందర్భంగా మండలంలోని కాదూలుర్, పాల్వంచ,టేక్మాల్, గ్రామాల్లోని చెరువులల్లో చేప పిల్లలను వదలండం జరిగింది టేక్మాల్ మండల మొత్తానికి 4,20 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయగా శనివారం రోజు 2,76 లక్షల చేప పిల్లలను ఆయా గ్రామాల్ల చెరువుల్లోకి జిల్లా మత్స్యశాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ రజనీ, టేక్మాల్ స్థానిక సర్పంచ్ సుప్రజా భాస్కర్, జిల్లా ఎంపీటీసీ ఫోరం ఉపాధ్యక్షురాలు నిమ్మ వాణి రమేష్, పాల్గొన్ని ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సాహిచే విధంగా వారి చేయుత అందిస్తు రాష్ట్ర వ్యాప్తంగా చేపపిల్లలను పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా ఆయా గ్రామాల్లో మత్స్యకారులకు ముదిరాజ్ లకు చెందిన చెరువులను మీనన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల కట్టలు చెరువులోని ముళ్ల పొదల తొలిగింపు లాంటి చర్యలు చేపట్టడం వల్లన చేపల పెంపకానికి అనువుగా చెరువులు మారడంతో ఈసంవత్సరం చేపల ఉత్పత్తి అధికంగా ఉంటుందిని ఆశా భావం వ్యక్తంచేశారు స్థానిక సర్పంచ్ సుప్రజా భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సాహిచే విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు అని అన్ని వర్గాలతో పాటు ముదిరాజ్ ల జీవనవిధానం అయినటువంటి చేపల పట్టే వృత్తిని మెరుగు పరచాలని మత్స్యకారులకు దివ్యచక్రవాహనాలు రవాణా నిమిత్తం ఫోర్ వీలర్ వాహనాలను పంపిణీ చేశారని గత ప్రభుత్వాలు చేయని పని ఈ ప్రభుత్వం చేసి చూపిస్తుంది అని ఆమె తెలిపారు మత్సకారుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా తెరాస పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్, మాజీ ఎంపీటీసీ సీద్దయ్య,పట్నం రాములు, బాలకృష్ణ,మత్సకార సోసైటీ అధ్యక్షులు గంగారాం, సాయిలు,నర్సింలు. సాయిలు. సుధాకర్,భాగయ్య,దుర్గయ్య,రాము తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపాలిటీ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ నిధుల సమావేశం



(మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , అధ్యక్షతన జరిగిన సాధారణ నిధుల సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి , కమిషనర్ వేమన రెడ్డి ,కౌన్సిలర్లు,ఈ సంధర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపాలిటీని మోడల్ సిటీ గా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు పారదర్శక పాలన, మెరుగైన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని దిశానిర్ధేశం చేయడం జరిగింది. మునిసిపల్ పరిధిలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. రోడ్లు, డ్రైనేజీ మొదలైన మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిందిగా అదేవిధంగా ప్రధాన రహదారిపై ఉన్న ప్యాచ్ వర్కు చేపట్టవాలసిందిగా అధికారులను సూచించారు. స్వచ్ఛ ఘట్కేసర్" లక్ష్యంగా తడి, పొడి, హానికారక చెత్తను సోర్స్ సెగ్రిగెషన్ పద్దతిలో ప్రతీ వార్డులో సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల వెంకట్ రెడ్డి , కొమ్మగోని రమాదేవి , బొక్క సంగీత, బండారు ఆంజనేయులు , కొమ్మిడి అనురాధ , నశ్రీన్ సుల్తాన్ , సల్లూరి నాగజ్యోతి , బర్ల శశికళ , కడుపొల్ల మల్లేష్ , జహంగీర్ , బండారు వసంత , బత్తుల నరేష్ యాదవ్ , బేతల నర్సింగ్ , కుతాది రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ , ఎస్ కె షౌకత్ , మున్సిపల్ మేనేజర్ అంజి రెడ్డి , వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రికి స్థలం మంజూరు



**మేడ్చల్ జిల్లా** ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు శుభవార్త తెలియజేస్తూ ఘట్కేసర్ మున్సిపాలిటీ కి 100 పడకల హాస్పిటల్ మంజూరు కావడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కి, అలాగే తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి, అదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీష్ కి, ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ లోని 229 సర్వే నంబర్లో 2 ఎకరాలు 11 గుంటల స్థలాన్ని గతంలో మంత్రి కి, అదేవిధంగా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశామని తెలుపుతూ, ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని అతి త్వరలో 100 పడకల వైద్యశాలకు స్థలం మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీ పంపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛభారత్ నిర్వహించిన పిఏసిఏస్ సిబ్బంది

**నెక్కొండ** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సహకార సంఘ డి. సి. ఓ సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో సహకార సంఘ సిబ్బంది శనివారం రోజు స్వచ్ఛభారత్ నిర్వహించారు. సొసైటీ పరిసరాలను శుభ్రం చేసి చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి సొసైటీకి వచ్చే రైతుల సౌకర్యం కొసం సహకార సంఘ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎ.స్ సీఈవో మోడం సురేష్, సిబ్బంది పొట్లపల్లి సురేష్, ఎండి అస్మద్ బి , తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండలం స్వామివారి లింగోటం గ్రామంలో ప్రచారంలో భాగంగా సీపీఐ, సీపీఎం నాయకులకు స్వాగతం పలికిన టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

- రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులతో చెప్పిన టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండలం స్వామివారి లింగోటం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా సిపిఐ, సిపిఎం నాయకులు కూడా ప్రచారం చేస్తూ వారితో దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు స్వాగతం పలికి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వారితో అక్కడ జరుగుతున్న ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని వారికి ఆయన సూచించారు. అలాగే బీజేపీ పార్టీ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించి ఈ ఎన్నికల్లో వారికి గట్టి బుద్ధి చెప్పాలని ప్రజలకు చెప్పాలి రవీంద్ర కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు గడపగడపకు చేరుతున్నాయి అని ఆయన తెలిపారు. వచ్చేనెల 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 18,000 కోట్ల రూపాయల



కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని బీడు భూములన్నీ సస్యశ్యామలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సీపీఎం, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీ



రాహుల్ గాంధీతో పాదయాత్రలో పాల్గొన్న నెహ్రూ నాయక్
ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పట్టిన భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీతో కలసి డోర్నకల్ నీయేజకవర్గ బాద్యులు%ఐసీ%పిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, పాదయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట డోర్నకల్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు

# ఘనంగా నాగుల చవితి వేడుకలు.



**గూడూరు మహబూబాబాద్** గూడూరు మండల కేంద్రంలో నాగులచవితి వేడుకలు ఘనంగా శివాలయంలో నిర్వహించడం జరిగింది. భక్తులు తిరప్రసాధాలతో నిత్యం కొలువైన నాగులమ్మను పూలు, పండ్లు,పాలు,కోడిగుడ్లు,నైవేద్యంతో నాగులమ్మను అభిషేకించి కోరుకున్న కోరికలు తీర్చే కరుణగళ్ల తల్లి అని భక్తుల నమ్మకం.భక్తి శ్రద్ధలతో శివాలయంలో భక్తులు అధికంగా రావడం జరిగింది.ఆడపడుచులు భక్తి పారవశ్యం తో పూజలు చేశారు. గూడూరు శివాలయం కిటకిట లాడింది.

# నూతన తహసీల్దారుని శాలువతో సత్కరించిన తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్



నరసింహుల పేట మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మండల తహసిల్దార్ జి. వివేక్ ని శాలువాతో సత్కరించిన %ఐజీఖ% యూనియన్ మండల అధ్యక్షులు బేతమల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు జుట్టు యాకయ్య, మండల ఉపాధ్యక్షులు కోమిరే యాకస్వామి ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతు మండలంలో వివిధ గ్రామాలలో భూ సమస్యల తో సతమతమవుతున్న రైతుల యొక్క సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ. అలాగే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక ట్రాక్టర్లను కూపన్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లని సిజ్ చేయాలని కట్టుదిట్టమైన చర్యలను అమలు చేయాలని తాహసిల్దార్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెట్టి యాకయ్య, కొమిరి యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దొంగిలించబడిన 21 ఆటోలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

- 30లక్షలు విలువగల 21ఆటోలు స్వాధీనం చేసుకున్న మల్కాజిగిరి పోలీసులు





**(మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా** కర్ణాటక గుల్బర్గా నివాసి మగానూరి శ్రీనివాస్ (32) గత కొంత కాలంగా మౌలాలి ఆర్.టి.సి కాలనీలో నివసిస్తూ ఆటో నడిపించుకుంటు ఉండే వాడు. పార్క్ చేసి ఉన్న ఆటోలను టార్గెట్ చేస్తూ దొంగలించి కర్ణాటక లోని గుల్బర్గా కు చెందిన మునావర్ బేగ్ , అన్వర్ బేగ్ , జావేద్ తో కలిసి దొంగలించిన ఆటోలను కర్ణాటక లోని గుల్బర్గా లో అమ్ముకుంటున్నారు. నిందితుడు శ్రీనివాస్ పై ఇప్పటికే 21 కేసులు ఉన్నట్లు గుర్తించామని, మల్కాజిగిరి నేరేడ్మెట్, చందానగర్, మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇతనిపై కేసులు ఉన్నట్లు గుర్తించామని మల్కాజిగిరి డిసిపి రక్షిత మూర్తి తెలిపారు. నిందితుడు శ్రీనివాస్ వద్ద నుంచి 30లక్షలు విలువగల 21ఆటోలను స్వాధీనం చేసుకున్నామని మల్కాజిగిరి డిసిపి రక్షిత మూర్తి తెలిపారు. బైట్ : రక్షిత మూర్తి ( డిసిపి మల్కాజిగిరి)

# కేసీఆర్ నాయకత్వంలోనే మార్పు సాధ్యమయింది



- రేపటి కేసీఆర్ మునుగోడు బహిరంగసభ చారిత్రాత్మకం అవుతుంది
- తెలంగాణలో వచ్చిన మార్పు, అమలవుతున్న పథకాల మీద ప్రజలకు స్పష్టమయిన అవగాహన ఉన్నది
- మునుగోడులో ముఖ్యంగా తాగునీరు అందుతుండడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు
- తెలంగాణ ప్రభుత్వం చేసిన మేలును మరిచిపోలేమని అంటున్న ప్రజలు
- రాష్ట్రంలో అత్యధిక మందికి రైతుబంధు అందుతున్న నియోజకవర్గం మునుగోడు
- తొమ్మిది విడతలలో రూ.1041 కోట్లు ఇక్కడి రైతుల ఖాతాలలో జమయ్యాయి
- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం
- తెలంగాణ మాదిరిగా దేశంలో ఎక్కడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు
- కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది
- ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

- టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

కేసీఆర్ నాయకత్వంలోనే మార్పు సాధ్యమయింది టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం నాంపల్లి మండలం స్వామివారి లింగోటం ఎంపీటీసీ పరిధిలో పలువురు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......రేపటి కేసీఆర్ మునుగోడు బహిరంగసభ చారిత్రాత్మకం అవుతుంది అని ఆయన తెలిపారు. తెలంగాణలో వచ్చిన మార్పు, అమలవుతున్న పథకాల మీద ప్రజలకు స్పష్టమయిన అవగాహన ఉన్నది అని ఆయన అన్నారు. మునుగోడులో ముఖ్యంగా తాగునీరు అందుతుండడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు అని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన మేలును మరిచిపోలేమని అంటున్న ప్రజలు అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక మందికి రైతుబంధు అందుతున్న నియోజకవర్గం మునుగోడు

-తొమ్మిది విడతలలో రూ.1041 కోట్లు ఇక్కడి రైతుల ఖాతాలలో జమయ్యాయి అని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మాదిరిగా దేశంలో ఎక్కడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు

- కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది అని ఆయన తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ గారి సలహా మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చ నాయక్.

దేవత్ పల్లి ఎంపీటీసీ పరిధిలోగల రేఖ్య తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చ నాయక్ గారు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ గారి సలహా మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుత దేవత్ పల్లి ఎన్నికల ఇంచార్జీ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించగా రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ (ట్రై కార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గారు, తెలంగాణ రాష్ట్ర గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాళ్య నాయక్ గారు, జాన్సన్ నాయక్ గార్ల సమక్షంలో టిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం బిచ్చ నాయక్ గారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని, ఇలాగే ఇంకా ఎక్కువ సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల జీవితాలు మెరుగుపడాలన్నా, దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్ర స్థానంలో ఉండాలన్నా టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని విశ్వసించి ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఈ క్షణం



నుండి చిత్త శుద్ధితో టిఆర్ఎస్ పార్టీ కొరకు పనిచేస్తూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల లోతుల్లోకి తీసుకుపోవడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ గారు, ప్రొఫెసర్ రమణ నాయక్ గారు, నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నేనావత్ రాంబాబు నాయక్ గారు, సురేష్ నాయక్, శక్రు నాయక్ ఉన్నారు.

# యువత కి అండగా టిఆర్ఎస్

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తమ స్వస్థలం చండూర్ కు వచ్చిన పలువురు యువత రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను కలిసి తెరాస పార్టీకి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వారు చీఫ్ విప్ తో మాట్లాడుతూ సాంకేతిక రంగంలో హైదరాబాద్ నగరాన్ని కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతమైన స్థాయికి తీసుకెళ్లిందన్నారు. రాష్ట్రంలోని లక్షల మంది యువతకు హైదరాబాద్ నగరం సాఫ్ట్ వేర్ వేదికైందన్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలు నేడు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు ఉపాధిని కల్పిస్తున్నాయంటే అందుకు కారణం ప్రభుత్వం చొరవేనన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చెర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మరియు మధు, శ్రీధర్ తెరాస నాయకులు పాల్గొన్నారు.

# పాండురంగ విఠలేశ్వర స్వామి వారి అలంకరణలో శ్రీవారి దర్శనం

- కనుల నిండుగా స్వామివారి అలంకరణ
- స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**( మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా**
మల్కాజ్గిరి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో మహారాష్ట్ర పండలపూరిలోని పాండురంగ విఠలేశ్వర స్వామివారి అలంకరణలో నేటి శనివారం భక్తులకు శ్రీవారి దర్శనం.
భారతదేశంలోని వైష్ణవ దేవాలయాలలోని ప్రత్యేకమైన దేవాలయముగా పిలువబడే పండలపురంలోని పాండురంగ విఠలేశ్వర స్వామి వారి దేవాలయం. అక్కడి భక్తులు మహావిష్ణు అవతారాలలోని కృష్ణ అవతారంలోని మరొక అవతారమే పాండురంగ విఠలేశ్వర స్వామివారి అవతారమని నమ్మి కొలుస్తారు.
స్వామివారికి తొలి ఏకాదశి సందర్భంగా భారతదేశంలోని నలుమూలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుంటారని, నేటి శనివారం తెలంగాణలోని మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పండలపూరి, రుక్మిణి వల్లభుడు, పాండురంగ విఠలేశ్వర స్వామివారూ భక్తులకు కనుల నిండుగా దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ దళాలు, పువ్వుల మాలలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ఇలాంటి అలంకరణలో మహారాష్ట్రలోని పండలపురి విఠలేశ్వర స్వామిని దర్శించుకునే భాగ్యం కలిగించినందుకు ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకటరమణా చార్యులుని భక్తి భావంతో అభినందించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణా చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారిసేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అనుమానస్పదంగా వ్యక్తి మృతి



డోర్నకల్ మండలం లోని రాజు తండా లో బాదావత్ హార్య (68) అనే వేక్తి అనుమానాస్పదంగా శనివారం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ శ్యాంసుందర్, ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించరు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com